ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శనివారం 6 డిసెంబరు 2025

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

పెద్దపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ సిబ్బంది డిసెంబర్ 6న పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడత పోలింగ్ సిబ్బందికి కేటాయించిన మండలంలో శిక్షణ అనంతరం ఈనెల 6న మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సొంత మండలం (ఓటు హక్కు నమోదైన) ఎంపీడీవో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో తమ వెంట ఫారం 14 ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ప్రతులు తీసుకొని రావాలని, తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఉన్నతాధికారులు అందించిన సూచనలు పాటించాలని పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

● డీసీపీ రాంరెడ్డి

8

యాసంగి సాగు ప్రణాళిక ఖరారు..

- 2,40,165 ఎకరాల్లో సాగు కానున్న పంటలు
- అత్యధికంగా 2,08,728 ఎకరాల్లో సాగు కానున్న వరి
- ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల్లో పుష్కలంగా నీళ్లు



(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

జిల్లాలో యాసంగి సీజన్ పనులు ఆరంభమయ్యాయి. వరి కోతలు పూర్తి కావస్తుండడంతో వ్యవసాయ బావుల కింద రైతులు వరి నార్లు పోస్తున్నారు. కొందరు రైతులు దుక్కులు దున్నుతున్నారు. వర్షాధారం కింద పత్తి పంట సాగు చేసిన భూముల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 2,40,165 ఎకరాల్లో వరి, మొక్కజొన్న, తదితర పంటలు సాగు కానున్నాయని అంచనా వేశారు. సాగు నీటి వనరుల్లో పుష్కలంగా నీళ్లు ఉండడంతో రైతులు పూర్తి స్థాయిలో వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు సన్నద్ధమయ్యారు. జిల్లాలో సాగయ్యే పంటల్లో 2,08,728 ఎకరాల్లో వరి, 18,940 ఎకరాల్లో మొక్కజొన్న, 12,497 ఎకరాల్లో ఇతర పంటలను సాగు చేయనున్నారు. ఈ పంటల సాగుకు 38 వేల మెట్రిక్ టన్నుల యూరియా, 4,707 మెట్రిక్ టన్నుల డీఏపీ, 3,260 మెట్రిక్ టన్నుల పొటాష్, 22,732 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 599 మెట్రిక్ టన్నుల సూపర్ ఫాస్ఫేట్, మొత్తం 69,244 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. గడిచిన వర్షాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా పుష్కలంగా వర్షాలు కురిశాయి. అన్ని మండలాల్లో సాధారణ స్థాయికి మించి వర్షాలు పడ్డాయి. వానా కాలం సీజన్‌లో కూడా పూర్తి స్థాయిలో వరి, పత్తి, మొక్కజొన్న పంటలను సాగు చేశారు. జిల్లాకు వర ప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో పూర్తి స్థాయి నీటి మట్టం 80.501 టీఎంసీలు కాగా, అంతే మొత్తంలో నీళ్లు ఉండడం గమనార్హం. అలాగే శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో కూడా పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, అంతే మొత్తంలో నీళ్లు ఉన్నాయి. జిల్లాలో ఎస్సారెస్పీ కింద లక్షా 70 వేల ఎకరాల వరకు సాగవుతున్నది. ఈ నెలాఖరులో గానీ జనవరి మొదటి వారంలో ఆన్‌అండ్‌ఆఫ్ విధానంలో పంటలకు సాగు నీటిని విడుదల చేయనున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ద్వారా గుండారం రిజర్వాయర్, నంది మేడారం రిజర్వాయర్ భూములకు సాగు నీళ్ల

(మిగతా 8వ పేజీలో)

ముగిసిన తుది విడత నామినేషన్లు



ఏకగ్రీవంగా ఎన్నికైన నామిని రాజిరెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్థులు

పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు మండలాల పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు శుక్రవారం ముగిసింది. శనివారం నామినేషన్ల పరిశీలన, 9న అభ్యర్థుల ఉపసంహరణ జరగనుంది. సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి సర్పంచ్ పదవికి ఒకే నామినేషన్ రావడంతో నామిని రాజిరెడ్డి ఏకగ్రీవమయ్యారు. ఈనెల 17న పోలింగ్ జరగనుంది. మండలాల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.

పెద్దపల్లి రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న పంచాయతీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం 120 మంది సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు చేయగా, 464 మంది వార్డు సభ్యులకు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ తెలిపారు. అయితే మూడోవ విడతలో భాగంగా మూడు రోజులుగా 30 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 207 సర్పంచ్‌లకు, 294 వార్డు స్థానాలకు 830 నామినేషన్‌లు దాఖలు అయినట్లు ఎంపీడీవో తెలిపారు.

సుల్తానాబాద్, (ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ మండలంలోని నారాయణరావుపల్లి సర్పంచ్ పదవికి ఒకే నామినేషన్ రావడంతో నామిని రాజిరెడ్డి ఏకగ్రీవమయ్యారు. నామినేషన్ల చివరి రోజు శుక్రవారం భారీగా నామినేషన్ల దాఖలయ్యాయి. మండలంలో 27 గ్రామపంచాయతీలకు 200 నామినేషన్లు, 262 వార్డు స్థానాలకు 682 నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం ఒకరోజే సర్పంచ్‌కు 123, వార్డులకు 420 నామినేషన్ల వచ్చాయి. కాగా బొంతకుంటపల్లి గ్రామంలోని 3వ వార్డుకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.

ఓదెల, (ఆంధ్రజ్యోతి): మండలంలో 22 గ్రామాల్లో సర్పంచ్‌లకు, 198 వార్డులకు నామినేషన్లు ముగిసాయి. రెండు రోజుల్లో సర్పంచ్‌లకు 49, వార్డులకు 169 నామినేషన్లు వచ్చాయి. కాగా శుక్రవారం భారీగా నామినేషన్లు వచ్చాయి. సర్పంచ్‌కు 107, వార్డు స్థానాలకు 385 దాఖలు కాగా, మొత్తం సర్పంచ్‌కు 156, వార్డు స్థానాలకు 554 నామినేషన్లు దాఖలయ్యాయని ఎంపీడీవో తెలిపారు.

ఎలిగేడు, (ఆంధ్రజ్యోతి): మండలంలోని 12 గ్రామపంచాయతీల సర్పంచ్ పదవులకు మూడు రోజుల్లో 82 మంది నామినేషన్లు దాఖలు చేశారు. 114 వార్డు స్థానాలకు 299 మంది నామినేషన్లు సమర్పించారు.

కొనసాగుతున్న బుజ్జగింపులు

- నేడు రెండో విడత నామినేషన్ల ఉపసంహరణ
- గెలుపు కోసం అభ్యర్థుల పాట్లు



పాలకుర్తి/అంతర్గాం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. రెండో విడత నామినేషన్ల పరిశీలన ముగియడంతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. నామినేషన్ వేసిన వారిని బరిలో నుంచి తప్పించేందుకు బుజ్జగింపులు సాగుతున్నాయి. ఫలానా అభ్యర్థి బరిలో ఉంటే తమ గెలుపు ఓటములపై ప్రభావం చూపుతుందని గుర్తించిన కొందరు ప్రత్యర్థి అభ్యర్థులను బరిలో నుంచి తప్పించే పనిలో నిమగ్నమయ్యారు. అందుకోసం బుజ్జగింపులు, బేరసారాలు చేస్తున్నారు. అప్పటికి వినకుంటే ప్రత్యర్థికి సమీప బంధువులతో, నియోజకవర్గం స్థాయి రాజకీయ నాయకులతో చెప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ తమకు అనుకూలంగా వచ్చిందని, రాజకీయ జీవితంలో ఇది ఒక్కటే అవకాశమంటూ నామినేషన్ వేసిన వారు ఉపసంహరించుకోవాలని వేడుకొంటున్నారు. మరి కొన్ని గ్రామాల్లో ఏకగ్రీవం చేయడానికి అత్యధికులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం ఒక పక్క బేరసారాలు చేయడంతో పాటు తమ పార్టీ నాయకుల ద్వారా ఇతర పదవులు ఇప్పిస్తామని ఆశపెడుతున్నారు. తమకు అవకాశం కల్పించాలని కోరుతూ అభ్యర్థులు తాము గెలిస్తే గ్రామానికి చేయనున్న సేవలను వివరిస్తూ సోషల్ మీడియాలో మ్యానిఫెస్టోలను చక్కర్లు కొట్టిస్తున్నారు. పాలకుర్తి మండలంలో 16 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 88 మంది, 156 వార్డులకు 414 మంది, అంతర్గాం మండలంలోని 15 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థులుగా 80 మంది, 132 వార్డులకు 305 మంది నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 6వ తేదీ వరకు ఉంది. అప్పటి వరకు వీలైనన్ని ఏకగ్రీవం అయ్యేలా, కొందరిని పోటీ నుంచి తప్పుకోవాలని మంతనాలు కొనసాగుతున్నాయి.

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలి



కాల్వశ్రీరాంపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్/ మంథని/ రామగిరి/ ముత్తారం, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం మొదటి విడత పోలింగ్ జరిగే కాల్వశ్రీరాంపూర్ కమాన్‌పూర్, మంథని, రామగిరి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయాలన్ని తనిఖీ చేశారు. మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఈ నెల 6న పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 వరకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా సాగేలా చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పంపిణీ నిబంధనల మేరకు సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, రిసెప్షన్ సెంటర్ల వద్ద ఏర్పాట్లపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా సాగేలా చూడాలన్నారు.

అనంతరం మంథని పట్టణ శివారులో నిర్మించే శ్రీపాద మార్గ్ ఫోర్‌లేన్ విస్తరణ పనుల కోసం అలైన్మెంట్‌ను పరిశీలించారు. ట్రెంచ్ కట్టింగ్ పనులు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో సురేష్, జడ్పీ సీఈవో నరేందర్, అధికారులు ఉన్నారు.



శ్రీపాద మార్గ్ ఫోర్‌లేన్ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలిస్తున్న కలెక్టర్

శిశు మరణాలను తగ్గించాలి



ఆసుపత్రిలో సిబ్బందితో మాట్లాడుతున్న సంకల్ప బృందం

కళ్యాణ్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని నవజాత శిశు కేంద్రాన్ని సంకల్ప ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, వైద్యాధికారి లక్ష్మీభవాని, వెంకటేశ్వర్లు, డీహెచ్‌ఎంవో వాణిశ్రీ శుక్రవారం సందర్శించారు. ఆసుపత్రిలోని నవజాత శిశువుల చికిత్స విధానాన్ని పరిశీలించారు. తక్కువ బరువుతో పుట్టిన శిశువులు, నెలలు నిండక ముందు పుట్టిన శిశువులపై ఆరా తీశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ శిశు మరణాల రేటు తగ్గించాలని, శిశువులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు తల్లులకు అవగాహన కల్పించాలని, నెలలు నిండక ముందు పుట్టిన శిశువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన శిశువులను ఎప్పటికప్పుడు ఫాలోప్ చేస్తూ క్షేత్రస్థాయి సిబ్బందిచే గృహ సందర్శనలు చేయాలన్నారు. శిశువుల ఎదుగుదలకు ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం అడ్డగుంటపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. ప్రతి మంగళవారం మహిళ ఆరోగ్య కేంద్రాన్ని నిర్వహించేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. పిల్లల వైద్య నిపుణుడు రాజీవ్, నర్సింగ్ ఆఫీసర్ సువర్ణ, ల్యాబ్ ఇన్‌చార్జి శివ ఉన్నారు.

లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

కోల్‌సిటీ, (ఆంధ్రజ్యోతి): లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో వాణిశ్రీ చెప్పారు. శుక్రవారం పలు ప్రైవేట్ ఆసుపత్రులను, స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని స్కానింగ్ డాటా, ఫారం-ఎఫ్ సంబంధిత రికార్డులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయడం నేరమని, డయాగ్నోస్టిక్ టెక్నిక్ చట్టం 1994 ప్రకారం చట్ట విరుద్ధమని, ఎవరైనా గర్భంలో ఉన్న శిశువు ఆడ, మగ అని చెబితే చర్యలు తీసుకుంటామన్నారు.

లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

కోల్‌సిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రాజీ మార్గమే రాజ మార్గంగా ఈనెల 21న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 13న నిర్వహించాల్సిన లోక్ అదాలత్ 21తేదికి మార్చినట్లు ఆయన తెలిపారు. లోక్‌అదాలత్‌ల ద్వారా రాజీ కుదుర్చుకుంటే ఎలాంటి అప్పీళ్లకు ఆస్కారం ఉండదన్నారు. లోక్ అదాలత్‌లలో క్రిమినల్ కేసులు, సివిల్‌దావాలు, చెక్‌బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ బీమా కేసులు, గృహహింస, వరకట్న వేధింపుల కేసులలో రాజీ కుదుర్చు కోవచ్చన్నారు.

ఇకపై సింగరేణి గ్లోబల్ లిమిటెడ్

● సింగరేణి విజన్-2047 డాక్యుమెంట్ విడుదల చేసిన సీఎండీ



దాక్యుమెంట్‌ను విడుదల చేస్తున్న సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్లు

గోదావరిఖని, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి రంగాలను విస్తృత పరిచేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలకు రూపకల్పన చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విజన్ 2047కు అనుబంధంగా సింగరేణి విజన్ డాక్యుమెంట్‌ను ప్రకటించింది. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో గురువారం రాత్రి జరిగిన సమావేశంలో సంస్థ చైర్మన్ బలరాం డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. 2030 నాటికి స్వల్పకాలిక ప్రణాళికను ప్రకటించిన ఆయన బహుముఖ వ్యాపార విస్తరణ, అభివృద్ధి వ్యూహాలను వివరించారు. 2030నాటికి సింగరేణి సంస్థ వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించే దిశగా ప్రణాళికలను ప్రకటించారు. అలాగే 5850 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి వివరాలను తెలిపారు. ఇక 2047 నాటికి 22ఏళ్ల దీర్ఘకాలిక ప్రణాళికలో 15వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుందని, 25గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు. సింగరేణి సంస్థ భవిష్యత్‌తోపాటు రాష్ట్ర, దేశ అవసరాలకు అనుగుణంగా బొగ్గు రంగంతోపాటు ఇతర రంగాల్లోకి విస్తరించేందుకు ప్రణాళికలు చేసినట్టు వివరించారు. పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తిపై సింగరేణి ఫోకస్ చేస్తుందన్నారు. దేశ విదేశాల్లో కీలక ఖనిజ రంగాల్లో ప్రవేశించడానికి సింగరేణికి అను బంధంగా గోబల్ సింగరేణి లిమిటెడ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

2030 నాటికి వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసేందుకు ప్రస్తుత లీజు ప్రాంతాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో కొత్త బ్లాక్‌లను చేపడుతామన్నారు. ప్రస్తుతం 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి 4400 మెగావాట్లకు పెంచాలని, అందుకు కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. 245మెగావాట్ల సోలార్ ఉత్పత్తితో నడుస్తున్న సింగరేణిని 2030నాటికి 2000 మెగావాట్ల సోలార్ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం రాజస్థాన్‌లో 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పలు జలాశయాలపై 800మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. ఓపెన్ కాస్టు డంప్‌లపై 100మెగావాట్ల పవన విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే 500 మెగావాట్ల పంప్‌డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమయ్యామన్నారు. ఎఫ్‌డీఆర్ ఈ హైబ్రిడ్ ఆర్‌టీసీ విభాగాల్లో కలిపి మరో 1500మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని, 700 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జి స్టోరేజీ సిస్టంలను సోలార్ ప్లాంట్ల వద్ద ఏర్పాటు చేసే ప్రణాళికలు ముందుకు సాగుతున్నాయన్నారు. వివిధ కీలక ఖనిజ రంగంలో ప్రవేశించేందుకు నిర్ణయం తీసుకున్న సింగ రేణికి బంగారం అన్వేషణకు అనుమతులు లభించాయని చెప్పారు. 2047 నాటికి అవసరమయ్యే థర్మల్ విద్యుత్‌ను 5000మెగావాట్ల సోలార్ విద్యుత్‌ను, 2815మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్‌ను, 1500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజీ ప్లాంట్లను, 500మెగావాట్ల జియో థర్మల్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని, మొత్తం 25గిగావాట్ల పరిమాణంలో వివిధ రకాల పునరుత్పాదక విద్యుత్‌ను ఉత్పత్తి చేయనున్నట్టు పేర్కొన్నారు. కాలుష్య నివారణ కోల్ వాషరీలను, కోల్ గ్యాసిఫికేషన్, లిక్విఫికేషన్ ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. కార్బన్ ఉద్గారాలను అదుపు చేస్తూ వాటితో ఉప యోగకర పదార్థాలు తయారు చేస్తామన్నారు. మూత పడిన గనుల్లో ఉన్న నీటి వసతులను పంప్‌డ్ హైడ్రో ప్రాజెక్టుల కోసం వినియోగిస్తామని, మెటల్ మైనింగ్ రంగంలో అన్వేషణ విభాగపు సేవలు అందిస్తామని సీఎండీ చెప్పారు. వీటి ద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరగడంతో కార్మిక సంక్షేమ కార్యక్రమాలు విస్తరిస్తామని విజన్ డాక్యుమెంట్‌లో సీఎండీ పేర్కొన్నారు.

పాఠశాలల పనితీరును ప్రతీనెల పరిశీలించాలి : కలెక్టర్

పెద్దపల్లికల్చరల్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యాధి కారులు, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు ప్రతి నెలా పాఠశాల లను పరిశీలించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అభ్యసన అభివృద్ధి అమలుపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి ఎంఈఓలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు పాఠశాలలను పరిశీలించాలన్నారు. జిల్లాలోని 14 మంది ఎంఈఓలు, 36 మంది కాంప్లెక్స్ హెచ్‌ఎంలు తమ పరిధిలోని పాఠశాలల్లో ప్రతి నెల మానిటరింగ్ చేసి, బోధన ప్రక్రియలోని లోటుపాట్లను గుర్తించాలన్నారు. వాటికి అనుగుణంగా నివేదికను సిద్ధం చేసి జిల్లా స్థాయి సమీక్షలో వివరించాలన్నారు. పదో తరగతి సిలబస్‌ను త్వరగా పూర్తి చేసి, స్టడీ అవర్స్‌ను నిర్వహించాలన్నారు. అకాడమిక్ ప్యానల్ బృందాలు పలు పాఠశాలలో నిర్వహించిన పరిశీలనలో ఉపాధ్యాయుల బోధన తీరు, పాఠశాల నిర్వహణ, విద్యాఅభివృద్ధి, విద్యార్థుల కనీస సామర్థ్యం, తరగతిలో కనిపించిన లోపాలు, ఉపాధ్యాయు లకు ఇచ్చిన సూచనల అంశాల నివేదికను పరిశీలిం చినట్లు తెలిపారు. వారి సూచనల అమలు వల్ల ఎలా అభివృద్ధి జరుగుతున్నదనే విషయాన్ని నెల రోజుల తర్వాత పరిశీలించి, నివేదికలు సిద్ధం చేస్తామన్నారు. హెడ్‌మాస్టర్లతో కూడా ప్రత్యేక సమీక్షలు నెలవారిగా నిర్వహిస్తామని అన్నారు. అకాడమిక్ మానిటరింగ్ అధి కారి షేక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



ఉద్యోగాలు పొందిన పలువురు విద్యార్థులు

పెద్దపల్లి కల్చరల్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం టాస్క్ సెంటర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో 16 ప్రైవేటు సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో 931 మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొనగా, 81 మందికి అవకాశాలు లభించాయని తెలిపారు. ఎవరూ నిరుత్సాహ పడవద్దని, జాబ్ రాని వారు మరోసారి నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. అలాగే టాస్క్ సెంటర్లలో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగులకు వివిధ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రతీ ఒక్కరు తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులకు కలెక్టరేట్ పాలనాధికారి ప్రకాష్ నియామక పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య అధికారులు పాల్గొన్నారు.

నేడు హైకోర్టు న్యాయమూర్తుల రాక

సుల్తానాబాద్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సుల్తానాబాద్ కోర్టుకు అనుబంధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో అదనపు కోర్టును సుల్తానాబాద్‌లో శనివారం ఉదయం 11 గంటలకు హైకోర్టు న్యాయమూర్తులు అలిశెట్టి లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావులు ప్రారంభించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, భూమయ్యలు పేర్కొన్నారు. జిల్లా జడ్జి సునీతతోపాటు వివిధ కోర్టుల జడ్జిలు రానున్నట్లు తెలిపారు. కోర్టు ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేశారు.

రామగుండంలో నిలిచిపోయిన ఉచిత ఇసుక

● పెరిగిన ఇసుక ధరలు ● నిర్మాణాలు, అభివృద్ధి పనులకు ఆటంకాలు...

కోల్‌సిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రామగుండం నియోజకవర్గంలో ఉచిత ఇసుక సరఫరా నిలిచిపోయింది. నాలుగు నెలల క్రితం జిల్లా యంత్రాంగం గోదావరి నది నుంచి ఇసుక తీయకుండా ర్యాంపులకు అడ్డంగా కందకాలు తవ్వింది. ఇసుక పక్కదారి పడుతుందనే ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ సీరియస్‌గా స్పందించి గోదావరి నుంచి స్థానిక అవసరాలకు ఇసుక తీసుకెళ్లే రీచ్‌లను మూసివేయించారు. నెల రోజుల క్రితం వరకు గోదావరికి వరదలు ఉండగా ప్రస్తుత వరదలు తగ్గుముఖం పట్టాయి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇసుక అందుబాటులో లేకపోవడంతో ధరలు పెరిగిపోయాయి. గతంలో రూ.1000నుంచి రూ.1500 ట్రాక్టర్ ఇసుక లభించగా ఇప్పుడు రూ.3000లకు చేరింది. అంతర్గాం, మేడిపల్లి, లింగాపూర్, మల్కాపూర్ ఇసుక రీచ్‌లు బంద్ అయ్యాయి. గతంలో ఉన్న నిల్వలనే నిర్మాణాలకు వాడుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సింగరేణి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పంచాయతీరాజ్, తదితర విభాగాలకు చెందిన అభివృద్ధి పనులక ఇసుక దొరకని పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడిప్పుడే నిర్మాణ రంగం పుంజుకున్న పరిస్థితుల్లో ఇసుక దొరకక పోవడంతో నిర్మాణదారులు ఇబ్బందులు పడుతున్నారు. గోదావరిఖని, ఎన్‌టీపీసీ, రామగుండంలలో ఇసుక, మట్టి రవాణాపై 200ట్రాక్టర్లు ఆధార పడ్డాయి. ఒక్క గోదావరిఖనిలోనే 100ట్రాక్టర్లు ఉన్నాయి. ఐదు నెలలుగా గిరాకీలు లేక ట్రాక్టర్ల లేబర్లు, డ్రైవర్లు ఖాళీగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.



ర్యాలీ నిర్వహిస్తున్న ట్రాక్టర్ల యజమానులు, కూలీలు

ఖనిలో ట్రాక్టర్ల యజమానుల ర్యాలీ

కోల్‌సిటీ/జ్యోతినగర్, (ఆంధ్రజ్యోతి): రామగుండంలో నిలిచిపోయిన ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని శుక్రవారం ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. గోదావరిఖని బాపూజీనగర్‌లోని అసోసియేషన్ కార్యాలయం నుంచి అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ మెయిన్ చౌరస్తా, మున్సిపల్ జంక్షన్ మీదుగా ఎన్‌టీపీసీ రామగుండం వరకు నిర్వహించారు. ఎన్‌టీపీసీ రామగుండం ట్రాక్టర్ల యజమానులు ర్యాలీలో పాల్గొన్నారు. ఉచిత ఇసుక పాలసీని పునరుద్ధరించాలని, ట్రాక్టర్ల ఓనర్లు, డ్రైవర్లు, లేబర్లకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చొరవ చూపాలని కోరారు. ఎన్టీపీసీ, రామగుండం, కుందనపల్లి, గోదావరిఖని ట్రాక్టర్ యజమానులు గొడుగు శ్రీనివాస్, శివకుమార్, మేకల పోశం, కుమార్, సంపతిచౌదరి, పాల్గొన్నారు.

వృద్ధ దంపతుల అనుమానాస్పద మృతి



నర్సింగాపూర్‌లో విచారిస్తున్న ఏసీపీ మాధవి

వీణవంక, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి కొమురారెడ్డి(90), భార్య సింగిరెడ్డి చిలుకమ్మ(70) దంపతులు శుక్రవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. వృద్ధదంపతుల కూతురు కొత్తిరెడ్డి సరోజన శుక్రవారం ఎప్పటిలాగే ఎలబాక నుంచి తల్లిదండ్రులను చూసేందుకు గ్రామానికి వచ్చింది. ఇంట్లోకి వెళ్లి చూడగా ఇద్దరు రెండు మంచాల్లో మృతిచెంది ఉన్నట్లు గుర్తించింది. ఇంటి పక్కన ఉన్నవారికి సమాచారం అందించింది. కొమురారెడ్డి కొంతకాలంగా అనారోగ్యానికి గురై మంచాన పడ్డాడని, జీవింతపై విరక్తిచెంది ఇద్దరు పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారని కూతురు సరోజన పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. హుజురాబాద్ ఏసీపీ మాధవి సంఘటన స్థలానికి చేరుకొని విచారించారు. దంపతుల మృతదేహాలను పోస్టుమార్టమ్ కోసం జమ్మికుంట ప్రభుత్వాస్పత్రికి తరలించినట్టు తెలిపారు.

ఉరి వేసుకొని బీటెక్ విద్యార్థి బలవన్మరణం



అభినయ్‌సుదన్(ఫైల్)

హుజూరాబాద్‌రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిర్సపల్లి గ్రామంలో ఓ బీటెక్ విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని కొక్కొండ రమేష్-రజితల కుమారుడు అభినయ్ సుదన్(19) మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లోని బాత్రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబసభ్యులు చికిత్సనిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు వెల్లడించారు. అభినయ్‌సుదన్ ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. తండ్రి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో పవర్‌లూం కార్మికుడి ఆత్మహత్య

తంగళ్లపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన పవర్‌లూం కార్మికుడు ఎల్లా రమేష్(41) ఆత్మహత్యకు చేసుకున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. గతంలో రమేష్ పవర్‌లూం కార్మికుడిగా పనిచేశాడు. కొంత కాలంగా మద్యానికి బానిసై అందిన కాడికి అప్పులు చేశాడు. ఈ విషయమై భార్య లత మందలించడంతో ఈనెల 3వ తేదిన ఇంటి నుంచి వెళ్లిన రమేష్ మండల కేంద్రం శివారు మానేరు నదిలో దూకి ఆత్మహత్య చేసుకుని శుక్రవారం శవమై కనిపించాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉపేంద్రచారి తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



తొంటి రమేష్(ఫైల్)

కరీంనగర్ క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగునూర్-జూబ్లీనగర్‌ల మధ్య నవంబరు 30న రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కరీంనగర్‌రూరల్ మండలం చామనపల్లికి చెందిన తొంటి రమేష్(20) చికిత్సపొందుతూ మృతిచెందాడని కరీంనగర్ రూరల్‌సీఐ ఏ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా తీవ్రంగా గాయపడిన రమేష్‌ను కుటుంబసభ్యులు హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడచికిత్స చేయిస్తుండగా శుక్రవారం మృతిచెందాడని తెలిపారు. మృతదేహానికి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

కరీంనగర్ క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బాలికపై అత్యాచారం చేసినకేసులో నిందితుడు మాడుపు నరసింహచారి(35)కి 20 సంవత్సరాలు జైలుశిక్ష విధిస్తూ జిల్లా మొదటి అదనపుసెషన్స్ న్యాయమూర్తి వెంకటేష్ శుక్రవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం... బాలిక(11) ఏడవతరగతి చదువుతున్నది. బాలిక ఇంటిపక్కనే నిందితుడు మాడుగు నరసింహచారి తనతల్లితోకలిసి కిరాయి ఉంటున్నాడు. పక్కపక్కనే ఇల్లు ఉండడంతో బాధిత బాలిక తరచూ నిందితుడు నరసింహచారి ఇంటికి వెళుతుండేది. ఆ క్రమంలో అక్కడనే పడుకుంటూ ఉండేది. అదే అలుసుగా తీసుకున్న నిందితుడు బాలికకు మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు. వయస్సువచ్చిన తరువాత వివాహం చేసుకుంటానని నమ్మించి రెండుసార్లు అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించాడు. ఈ విషయం తెలుసుకున్న బాధితురాలి తల్లి నిందితుడి తల్లిని అడిగితే నాకొడుకుకు నీ కూతురును ఇచ్చి పెళ్లి చేయమని దబాయించింది. ఈ విషయమై సదరు బాధితురాలు 2022మార్చి 2న త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమేరకు పోలీసులు నిందితుడు నరసింహచారిపై భారతీయ శిక్షాస్మృతిలోని అత్యాచారం కేసుతోపాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. అప్పటి సీఐ శ్రీనివాసరావు కేసు విచారణజరిపి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి శరత్ కోర్టులో సాక్షులను హాజరు పరిచి వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి వెంకటేష్.. నింది తుడిపై కేసు రుజువుకావడంతో నిందితుడు మాడుపు నరసింహచారికి 20ఏళ్ల జైలు శిక్షతోపాటు వెయ్యిరూపాయల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పుచెప్పారు. ఈకేసులో సమర్థవంతంగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్షపడేలా కృషిచేసిన అప్పటిఇన్‌స్పెక్టర్(ఏసీపీ) తుల శ్రీనివాసరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి శరత్, ఇతర పోలీసు అధికారుల బృందాన్ని పోలీస్‌కమిషనర్ అభినందించారు.

బోరు మోటార్ల చోరీ

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండల కేంద్రంలోని బోరు మోటార్ల మరమ్మతు దుకాణం నుంచి గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్లను గురువారం రాత్రి అపహరించుకుపోయారు. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని బంజేరు గ్రామానికి చెందిన బాబు మండలకేంద్రంలో బోరు మోటార్ల మరమ్మతు దుకాణం నడుపుతున్నాడు. మరమ్మతు కోసం రైతులు తీసుకు వచ్చినమోటార్లను దుకాణంలోంచి గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి. చోరీ ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు

- ఎన్నికల సమయంలోనే నియంత్రణ
- గ్రామాల్లో ఇష్టారీతిన మద్యం విక్రయాలు



కరీంనగర్ క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజజ్యోతి): గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో నియంత్రణ చేపడుతున్నా ఆ తర్వాత గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు సాగుతున్నాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ, పోలీసు శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని మద్యం బెల్ట్ షాపులను మూసివేయిస్తున్నారు. గ్రామాల్లో, రోడ్ల పక్కన విచ్చలవిడిగా కిరాణాషాపులకు రెట్టింపు సంఖ్యలో మద్యం బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి, నిబంధనలకు విరుద్ధంగా 24 గంటల పాటు యథేచ్ఛగా మద్యం విక్రయాలు జరుపుతున్నప్పటికీ ఎక్సైజ్, ఇటు పోలీసుశాఖ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పట్టించుకోవటం లేదు. మద్యం మత్తులో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని నివేదికలు చెపుతున్నా బెల్టు షాపుల నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు. బెల్ట్‌షాపులతో పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు ఆర్థికపరమైన లాభాలుం డటంతోనే వీటి పై కన్నెత్తి చూడటంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు అత్యధిక ఆదాయం సమకూర్చిపెడుతున్న మద్యం అమ్మకాలపై ప్రభుత్వ వైఖరి కూడా చూసి చూడనట్లుగా ఉన్నది. ప్రజల ప్రాణాలకు భద్రత, రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాగునీరు సైతం దొరకని గ్రామాల్లో అర్ధరాత్రి వేళ కూడా మద్యం చేయి చాచితే అందు బాటులో ఉండేలా గల్లీ గల్లీకి బెల్ట్‌షాపులు ఏర్పడ్డాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6 వేలకుపైగా బెల్ట్‌షాపులు మద్యం విక్రయాలను చేస్తున్నట్లు అంచనా.



● ఎన్నికల వేళ అధికారుల తనిఖీలు

ఎన్నికల సమయంలో పల్లెలు, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ పోలీసుశాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల వేళ గ్రామాలలో రాజకీయ పార్టీలు, వర్గాల మధ్య గొడవలు జరుగకుండా, పల్లెల్లో ప్రశాంత వాతావరణానికి భంగం కలుగకుండా మద్యం విక్రయాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గ్రామాలలో బెల్ట్‌షాపులను పోలీసులు మూసివేయిస్తూ నిర్వాహకులను తహసీల్దార్‌ల ఎదుట బైండోవర్ చేస్తున్నారు.

● ఆర్థికంగా చితికిపోతున్న పేద, కార్మిక కుటుంబాలు

గ్రామాలు, పల్లెల్లో విచ్చలవిడిగా మద్యం బెల్ట్‌షాపులతో గ్రామీణ ప్రాంత పేదలు, కార్మికుల కుటుంబాల జీవనం కల్లోలంగా మారుతున్నది. గ్రామాలలో బెల్ట్‌షాపుల ఏర్పాటుపై కొన్ని ప్రాంతాల్లో మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో మహిళలు ఉద్యమిస్తూ మద్య నిషేధం తీర్మానం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో గ్రామాలలో బెల్ట్‌షాపుల నిర్వహణకు అనధికారిక లైసెన్స్‌ల కోసం గ్రామ చావడిలో వేలం పాటలు నిర్వహించి షాపులను ఖరారు చేసుకుంటున్నారు. ఒక్కో షాపుకు లక్ష నుంచి 5 లక్షల రూపాయల వరకు కూడా పాడిన సందర్భాలు ఉన్నాయి. పల్లెల్లో మద్యం అమ్మకాల కారణంగా తమ కుటుంబాలు నాశనమైపోతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బెల్ట్‌షాపుల ద్వారా నెలనెలా ఎక్సైజ్, పోలీసు అధికారులకు, అండగా నిలుస్తున్న రాజకీయ నాయకులకు లక్షలాది రూపాయల ముడుపులు ముడుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.

నాటుసారా పట్టివేత

గంభీరావుపేట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మక్తానాయక్ తండాలో 5లీటర్ల నాటుసారాను పట్టుకున్నట్టు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు. మక్తానాయక్ తండాకు చెందిన బలరాం అనేవ్యక్తి గుడుంబా తయారు చేస్తున్నట్టు పక్కాసమాచారం మేరకు తనిఖీ చేయగా 5లీటర్ల నాటుసారా లభ్యమైనట్టు తెలిపారు. లభ్యమైన నాటుసారా సీజ్‌చేసి, బాధ్యుడైన బలరాంపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెల్లడించారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కరీంనగర్ క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎలాంటి అనుమతులు లేకుండా మానేరువాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్‌రెడ్డి తెలిపారు. బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద ఇసుక లోడ్‌తో వెళుతున్న ట్రారక్టర్లను శుక్రవారం పట్టుకుని, డ్రైవర్లపై కేసు నమోదు చేశామని, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని సీఐ తెలిపారు.

తహసీల్దార్ ఎదుట బైండోవర్

ఇల్లంతకుంట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. గ్రామాలలో మద్యం అమ్మేవారు, కేసులు ఉన్నవారు, ఉద్రిక్త పరిస్థితులు కల్పించే వారిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం బైండోవర్ చేసిన ఇద్దరితో కలిపి ఇప్పటి వరకు 183మందిని తహసీల్దార్ ఎదుట హాజరుపర్చినట్లు పేర్కొన్నారు.

రోడ్డు పనులు చేపట్టాలని గ్రామస్థుల ఆందోళన



అన్నారంలో ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

మానకొండూర్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మానకొండూర్-జమ్మికుంట డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా అన్నారంలో నిలిచిన రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అన్నారంలో ఆందోళన చేపట్టారు. వాహనాల రాకపోకలతో దుమ్ము ఇళ్లలోకి చేరుతోందని, ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ స్వాతి ప్రతీరోజు రోడ్డుపై నీరు పోసేలాచర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళన విరమించారు.

మానేరు చెక్‌డ్యామ్‌ను పేల్చివేశారు

- జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ప్రకాష్



గుంపుల చెక్ డ్యామ్‌ను పరిశీలిస్తున్న ప్రకాష్

ఓదెల/జమ్మికుంట రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గుంపుల తనుగుల మధ్య ఉన్న మానేరులో నిర్మించిన చెక్‌డ్యామ్ కూలిపోవడం నాణ్యత లోపం కాదని, ఇది ముమ్మాటికి పేల్చివేతేనని జలవనరుల శాఖ మాజీ చైర్మన్ ప్రకాష్ అన్నారు. నవంబర్ 21న, చెక్ డ్యామ్ పేల్చి వేసినట్లు ఫిర్యాదు చేయగా, 22న, ఎఫ్ఐఆర్ అయిందని, ఇప్పటివరకు కూడా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. శుక్రవారం నిజనిర్ధారణ కమిటీ ఆధ్వర్యంలో గుంపుల, తనుగుల చెక్ డ్యామును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, సంఘటన స్థలంలో జిలెటిన్ స్టిక్స్ దొరికినా, కొందరు నాణ్యతాలోపం అనడం విడ్డూరమని తెలిపారు. దిగువనున్న వావిలాల చెక్ డ్యామ్ నాణ్యతలోపం వల్ల కుంగిపోయిందన్నారు. ఇది మాత్రం కచ్చితంగా పేల్చివేతేనని తెలిపారు. నవంబర్ 21న, సంఘటన స్థలానికి సంబంధించిన ఇంజనీరింగ్ రవి కూడా పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారని, అనంతరం లేబలెటర్లో పరీక్ష చేసిన తర్వాత ఇది పేల్చినట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకోవడానికి ఈ సంఘటనకు పాల్పడ్డట్లు తెలిపారు. రైతుల కోసం కట్టిన చెక్ డ్యాముల్లో కొంత మేరకే నష్టం వాటిల్లినప్పటికీ ఎక్కడ కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదని తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కోసం కేసీఆర్ వందలాది కోట్లతో నిర్మించిన చెక్‌డ్యాములు రైతులకు ఉపయోగపడేవని, చెక్ డ్యామును పరిశీలించిన తర్వాత ఇది కచ్చితంగా పేల్చివేతేనని నిపుణులు కూడా తేల్చి చెప్తున్నారని అన్నారు. అయినా కూడా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని తెలిపారు.

కార్యక్రమంలో ప్రొఫెసర్లు సీతారామారావు, రాఘవరెడ్డి, జలవనరుల శాఖ మాజీఇంజనీర్లు దామోదర్‌రెడ్డి, వెంకటేశం శ్రీధర్ రావుదేష్ పాండే, వికాస జిల్లా అధ్యక్షుడు మల్లోజుల విజయ నంద్, వి.కా.స. ఎర్రోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడలో అగ్నిప్రమాదం

- షార్ట్ సర్క్యూట్‌తో మంటలు
- 30క్వింటాళ్ల పత్తి దగ్ధం



షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన పత్తి

వేములవాడ, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి ఆస్థినష్టం జరిగిన సంఘటన వేములవాడ పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. పట్టణంలోని భగవంతరావునగర్‌కు చెందిన పెరుగు జలందర్ అనేరైతు ఇంట్లో పత్తిని నిల్వచేశాడు.

షార్టుసర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో సుమారుగా 20నుంచి 30క్వింటాళ్ల వరకు పత్తి అగ్నికి దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఇంట్లో పత్తి నిల్వ ఎక్కువగా ఉండటంతో మంటలు క్షణాల్లో ఎగిసిపడ్డాయి. అదృష్టవశాత్తు ఇంటిలో ఎవరూలేకపోవడంతో ప్రమాదం తప్పింది. గమనించిన స్థానికులు వెంటనే అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు.

మంటలు చుట్టు పక్కలకు వ్యాపించకుండా నివారించడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. నష్టపోయిన రైతును అధికారులు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు కోరారు.

గడ్డిట్రాక్టర్ దగ్ధం



కాలిపోతున్న గడ్డి, ట్రాక్టర్

ఎలిగేడు, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్ని ప్రమాదంలో గడ్డిలోడ్‌తో వెళ్లుతున్న ట్రాక్టర్‌కు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. స్థానికుల వివరాల ప్రకారం.. సుల్తాన్‌పూర్‌లోని రేగులగడ్డ ప్రాంతం నుంచి శివపల్లికి గడ్డిలోడ్‌తో వెళ్లుతున్న ట్రాక్టర్‌కు అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటంతో డ్రైవర్‌గమనించి ట్రాక్టర్‌నురోడ్డుపై నిలిపివేశాడు. ఈ మంటల్లో గడ్డితోపాటు ట్రాలీ, ఇంజను, టైర్లు కాలిపోయాయని తెలిపారు.

దొంగ అరెస్ట్..

- రూ.3,92,500 స్వాధీనం



దొంగను అరెస్ట్ చూపిస్తున్న డీఎస్పీ నాగేంద్రచారి

సిరిసిల్ల రూరల్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి డబ్బుల బ్యాగును దొంగిలించిన కేసులో బండారి బాలరాజును శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సిరిసిల్లడీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. అతనిదగ్గర నుంచి రూ3లక్షల 92వేల 500లను రికవరీ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో టౌన్‌సీఐ కృష్ణతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. వేములవాడ పట్టణానికి చెందిన నార్ల శ్రీనివాస్ అనే వ్యాపారి హైదరాబాదులోని హోల్‌సేల్ దుకాణాలకు చెల్లించాల్సిన రూ.3లక్షల92వేల500 నగదుతో పాటు ఇతరపత్రాలను బ్యాగ్‌లో ఉంచుకొని ఈనెల3న వేములవాడ బస్టాండ్‌వద్ద బస్సు ఎక్కాడు. కొంతసేపటి తర్వాత తనబ్యాగు కనిపించకపోవడంతో సిరిసిల్ల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీసీఫుటేజీల ఆధారంగా నిందితుడిని వేములవాడ మండలం రుద్రారం గ్రామానికి చెందిన బండారి బాలరాజుగా గుర్తించి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి మొత్తం నగదును రికవరీచేసి, రిమాండ్‌కు తరలించామని తెలిపారు. కేసును ఛేదించిన పట్టణసీఐ కృష్ణ, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది శ్రీనివాస్, నాగరాజు, రవికుమార్‌ను డీఎస్పీ అభినందించారు.

అవినీతి నిర్మూలనకు కట్టుబడి ఉండాలి

- ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్



మాట్లాడుతున్న ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్

కరీంనగర్ క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అవినీతి నిర్మూలనకు సమాజంలోని ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని, అప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లోని ఏసీబీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డిసెంబర్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ అవినీతి నిరోధక వారోత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. అవినీతి నిరోదకశాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని చెప్పారు. అవినీతిపై 1064టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం క్యూఆర్ కోడ్‌ను విడుదల చేసిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో ఈ ఏడాది 32 కేసులు నమోదయ్యాయని తెలిపారు.

కొనుగోలు కేంద్రం నుంచి 10 ధాన్యం బస్తాలు చోరీ

వీర్నపల్లి(ఎల్లారెడ్డిపేట), డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వీర్నపల్లి మండలం బావుసింగ్‌నాయక్‌తండాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలు శుక్రవారం చోరీకి గురయ్యాయని బాధిత రైతు భూక్య సురేశ్ పేర్కొన్నాడు. ఆయన కథనం మేరకు.. గ్రామంలోని రైతు భూక్య సురేశ్ తనకున్న రెండు ఎకరాల్లో వరి పంటను కోసి కేంద్రానికి తరలించాడు. గతనెల 29న నిర్వాహకులు తూకం వేసిన 101 ధాన్యం బస్తాలను కేంద్రంలోనే నిల్వ చేశారు. గుర్తుతెలియని వ్యక్తులు అందులో నుంచి 10 సంచులను ఎత్తుకెళ్లారు. ధాన్యం తరలింపులో జాప్యం వల్ల తన ధాన్యం బస్తాలను అపహరించుకుపోయారని బాధిత రైతు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశాడు.

అధికారులు స్పందించి కేంద్రంలోని ధాన్యం బస్తాలను తరలించడంతో పాటు చోరీకి గురైన ధాన్యం సంచులపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరాడు.

ద్విచక్ర వాహనానికి సైడ్ ఇవ్వలేదని.. బస్సు డ్రైవర్‌పై దాడికి యత్నించిన యువకుడు

వేములవాడ టౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అతిగా మద్యం సేవించిన యువకుడు తన ద్విచక్ర వాహనానికి సైడ్ ఇవ్వలేదని ఏకంగా ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడికి యత్నించిన సంఘటన వేముల వాడలో శుక్రవారం చోటుచేసుకుంది. వేములవాడ ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు జగిత్యాల నుంచి మొదటి బైపాస్ మీదుగా వేములవాడ బస్టాండ్ వైపు వస్తోంది. ప్రయాణికులను దింపుతూ వస్తుండగా ఎక్కడపడితే అక్కడ బస్సు ఆపుతూ తన ద్విచక్ర వాహనానికి సైడ్‌ఇవ్వడం లేదని ఓ యువకుడు ఆగ్రహం చెందాడు. ఏకంగా రోడ్డుకు అడ్డంగా తన ద్విచక్రవాహనాన్ని నిలిపి ఆర్టీసీ బస్సును అడ్డుకున్నాడు.

బస్సు డోర్ వద్దకు చేరుకొని డ్రైవర్, కండక్టర్లపై తిట్ల పురాణం అందుకోవడమే కాకుండా దాడికి యత్నించాడు. సంఘటనను చిత్రీకరిస్తున్న ప్రయాణికులను సైతంతిట్టి సెల్‌ఫోన్ లాక్కునేందుకు ప్రయత్నించాడు. ఈ సంఘటనతో ప్రయాణికులు భయాందోళనచెందగా పోలీసులకు సమాచారం అందించారు. ఈమేరకు జరిగిన సంఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. ఇటీవల ఆర్టీసీ డ్రైవర్‌పై దాడిచేసిన సంఘటన మరవకముందే వేములవాడ ఆర్టీసీ అద్దెబస్సు డ్రైవర్‌పై ఆ యువకుడు వ్యవహరించిన తీరుతో ఆర్టీసీ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

కన్నుల పండువగా రథోత్సవం



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కోరుట్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని తాళ్ల చెరువు ప్రాంతంలోని గుంటి పురుమాండ్ల రథోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. దేవాలయంలో వేద పండితులు శంకర్ శర్మ, పణీంద్ర శర్మ, ఆరుణ్ శర్మ, కౌశిక్ చారి, సునిల్‌ల మత్రోత్చరణ మధ్య ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవాలయంలో మూల విరాట్‌కు అర్చన అభిషేకాలను జరిపారు. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ మూర్తులను రథంలో ఉంచి రతోత్సవంను నిర్వహించారు. రథోత్సవంలో ఉన్న స్వామిని దేవాలయం చుట్ట ప్రదక్షణను నిర్వహించిన భక్తులు రథం లాగీ మొక్కులు చెల్లించుకున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావుతో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఖీన్‌పూర్, కోరుట్ల పట్టణంకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

తెలంగాణ అండర్-19 చెస్ జట్టుకు కోచ్‌గా అనూప్ కుమార్



అనూప్ కుమార్

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బెంగుళూరులో ఈ నెల 5 నుంచి 7 వరకు జరగనున్న 69వ కళాశాలల అండర్-19 జాతీయ స్థాయి చెస్ పోటీల్లో పాల్గొనే తెలంగాణ జట్టుకు జిల్లాకు చెందిన కంకటి అనూప్ కుమార్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో పలుమార్లు తెలంగాణ చెస్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన అనూప్ అండర్-19 జట్టుకు కూడా కోచ్‌గా వ్యవహరించడం విశేషం. ఈ సందర్భంగా అనూప్‌కు జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఒలంపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు అభినందించారు.



పోలీసులకు సమాంతరంగా సేవలు

అయినా గుర్తింపునకు నోచుకోని హోంగార్డులు

- ఉద్యోగ భద్రత, హెల్త్‌కార్డు, కారుణ్య నియామకాల కోసం దీర్ఘకాల పోరాటం...
- నేడు హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం

కరీంనగర్ క్రైం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు. పోలీసులతో సమానంగా తమకు గుర్తింపు లభించటం లేదని హోంగార్డులు వాపోతున్నారు. పోలీసు శాఖకు అనుబంధంగా పని చేస్తున్న హోంగార్డులు దీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఇటు ప్రభుత్వం అటు పోలీసు శాఖలు పరిష్కరించలేక పోవడంతో నిర్లక్ష్యానికి గురవుతున్నారు. పోలీసులు నిర్వహించే ట్రాఫిక్, సివిల్ విధులతోపాటు అధికారుల వాహనాలకు డ్రైవర్లుగా, పోలీసు కార్యాలయాల వద్ద విధులను హోంగార్డులు సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం హోంగార్డుల సమస్యలు పరిష్కరించకుండా వెట్టి చాకిరి వ్యవస్థగానే చూస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి. గత ఏడాది సీఎం కేసీఆర్ హోంగార్డుల వేతనాలను తొమ్మిది వేల నుంచి 12 వేలకు పెంచారు. పనికి తగిన వేతనం లభించడంలేదనే అసంతృప్తి హోంగార్డులో నెలకొన్నది.

● స్వచ్ఛంద సంస్థగా ఆవిర్భవించి..

హోంగార్డుల వ్యవస్థ దేశ సరిహద్దుల్లో 1959లో పోలీసులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు స్వచ్ఛంద దళంగా ఆవిర్భవించింది. కాలక్రమేణా పోలీస్ శాఖకు అనుబంధంగా కొనసాగిస్తూ 1983లో హోంగార్డులకు దినసరి వేతనాలు అందజేశారు. ఆ తరువాత నెలసరి వేతనాలు చెల్లిస్తున్నారు. ఉద్యోగం శాశ్వతం కాక పోవడంతోపాటు రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులతో ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలు సరిపోవడం లేదని హోంగార్డులు వాపోతున్నారు. పోలీసు శాఖతోపాటు అగ్నిమాపకశాఖ, రవాణాశాఖ, కోర్టు, ఆర్టీసీ తదితర ప్రభుత్వ శాఖల్లో హోంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి రోజువారి గౌరవ వేతనం వెయ్యి రూపాయలు ఇస్తారు. ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులకు అదనంగా 30 శాతం అలవెన్స్ వసుంది. పదవీ విరమణ పొందిన హోంగార్డులకు ఎలాంటి ఆర్థిక సహకారం లభించడం లేదు. 30 సం వత్సరాల సర్వీసు పూర్తి చేసి, ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం జరగబోయే 63వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని డీజీపీ ఉత్తర్వులు ఇవ్వడంతో హోంగార్డులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1,127 మంది హోంగార్డులు ఉన్నారు.

ప్రధాన డిమాండ్లు

- 2017 ఎస్‌పీఏ ఉత్తర్వులను అమలు చేసి హోంగార్డులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.
- మరణించిన హోంగార్డు కుటుంబాలకు కారుణ్య నియామకాలు కింద ఉద్యోగ సౌకర్యం కల్పించాలి.
- 2025 సంవత్సరంలో మరణించిన హోంగార్డు కుటుంబాలకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఐదు లక్షల రూపాయలు అందజేయాలి.
- హోంగార్డులకు ఆరోగ్య భద్రత కార్డు సౌకర్యం కల్పించాలి.
- పెండింగ్‌లో ఉన్న యూనిఫాం అలవెన్స్ నిధులు విడుదల చేయాలి.
- పదవీ విరమణ పొందిన హోంగార్డులను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలి.
- కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో ఎక్స్ సర్వీస్‌మెన్‌కు ఇచ్చిన సడలింపులు హోంగార్డులకు ఇవ్వాలి.
- వేతనంలో కోత లేకుండా వారంలో ఒక సెలవు ఇవ్వాలి
- మహిళా హోంగార్డులకు ఒక నెల వేతనంతో కూడిన ప్రసూతి సెలవు కల్పించాలి.
- ఐదు సంవత్సరాల సర్వీసు కలిగిన హోంగార్డులకు కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించి శిక్షణ ఇవ్వాలి.
- కానిస్టేబుల్ అభ్యర్థుల ఎంపికలో 30 శాతం హోంగార్డులకు రిజర్వేషన్ కల్పించాలి.

విదేశాల్లో ఉన్నత విద్యపై అవగాహన తరగతులు

పెద్దపల్లి కల్చరల్, డిసెంబరు5 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉన్నత విద్య చదివేందుకు కరీంనగర్ బీసీ స్టడీ సర్కిల్‌లో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌పై ట్రైనింగ్ క్లాసులకు దరఖాస్తులు కోరుతున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రవికుమార్ తెలిపారు. విదేశాల్లో ఉన్నత విద్య చదవడంతో పాటు స్కాలర్‌షిప్‌లు పొందడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు ఉమ్మడి కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన వారు ఈ నెల 21 వరకు టీజీ బీసీ స్టడీ సర్కిల్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 040-24071178, 0878- 2268686 నెంబర్లలో ఆఫీసు సమయాల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

రేపు ట్రాన్స్‌కో సర్కిల్ క్రికెట్ జట్టు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి కరీంనగర్ ట్రాన్స్‌కో సర్కిల్ క్రికెట్ జట్టు ఎంపిక పోటీలను ఆదివారం నిర్వహించనున్నారు. జిల్లా కేంద్రంలోని కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నెట్స్‌లో ఉదయం 9 గంటల నుంచి ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభచాటే క్రీడాకారులను ఈ నెల 15 నుంచి 19వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి ట్రాన్స్‌కో డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ పోటీలకు ఎంపిక చేయనున్నామని పేర్కొన్నారు.

నాందేడ్ నుంచి కొల్లాం ప్రత్యేక రైలు

● ఫలించిన మంత్రి అడ్లూరి కృషి

జగిత్యాల అగ్రికల్చర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): నాందేడ్ నుంచి జగిత్యాల మీదుగా అయ్యప్పస్వాముల కోసం ప్రత్యేక రైలు నడపాలని కోరుతూ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ ముఖేష్ ఖన్నా రైల్వే అధికారులు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు విన్నవించారు. స్పందించిన మంత్రి దక్షిణ మధ్య రైల్వే జీఎంతో మాట్లాడి ప్రత్యేక రైలును ఏర్పాటు చేయించారు. డిసెంబరు 24, జనవరి 7 తేదీల్లో నాందేడ్ నుంచి కొల్లం వరకు(శబరిమల) ప్రత్యేక రైలు అందుబాటులో ఉండనుంది.

సీసీఎల్ఏ భూముల రిజిస్ట్రేషన్ పకడ్బందీగా నిర్వహించాలి

● దేవాదాయశాఖ ఉప కమిషనర్ సునీత

కరీంనగర్ కల్చరల్, డిసెంబరు 5: దేవాదాయశాఖకు చెందిన సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) భూముల రిజిస్ట్రేషన్ పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్, వరంగల్ జోన్ ఉప కమిషనర్ సునీత సూచించారు. శుక్రవారం ఉమ్మడి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పలు సూచనలు చేశారు. రాష్ట్ర కమిషనర్, ఉప కమిషనర్ ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలిచ్చారని అన్నారు. ఆలయాల భూములు 43వ సెక్షన్ కింద రిజిస్ట్రేషన్ చేసే ముందు పూర్వ రికార్డులైన కాస్ర, సేతువర్, చెస్ల వంటి వాటిని సేకరించి వాటిలో సర్వే నెంబర్లు ధ్రువీకరణ చేయాలని తెలిపారు. వివరాలను 22-ఏ(ఐ)సి ప్రొఫార్మాలో నమోదు చేసి రికార్డులను రాష్ట్ర కమిషనర్ కార్యాలయానికి పంపాలని పేర్కొన్నారు. సమావేశంలో ఉమ్మడి జిలా సహాయ కమిషనర్ నాయిని సుప్రియ, ఎండోమెంట్ ఇన్స్‌పెక్టర్లు, కార్యనిర్వహణాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఉప కమిషనర్ సునీత

నామినేషన్‌ను అనుమతించండి

● కోర్టును ఆశ్రయించిన అభ్యర్థి

యైటింక్లయిన్‌కాలనీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సర్పంచ్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను అధికారులు తిరస్కరించడంతో రామగిరి మండలం పెద్దపేట సర్పంచ్ అభ్యర్థి చింతపట్ల సుహాసిని హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 29న సర్పంచ్ అభ్యర్థిగా సుహాసిని నామినేషన్ దాఖలు చేశారు. నామినేషను తీసుకున్న అధికారులు గత నెల 30న జరిగిన నామినేషన్ల పరిశీలనలో ఆమె పేరు గ్రామ ఓటర్ల జాబితాలో లేకపోవడంతో నామినేషన్‌ను తిరస్కరించారు. కాగా తన కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయని, తన ఓటు గల్లంతు అయిందని తనకు సర్పంచ్‌గా పోటీ చేసే అవకాశం కల్పిస్తూ నామినేషన్‌ను ఆమోదించాలని కోరుతూ సుహాసిని హైకోర్టును ఆశ్రయించారు.

అసత్య ప్రచారాలు వ్యాప్తి చేస్తే చర్యలు

పెద్దపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల విషయంలో సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతున్నట్టు తమకు ఎటువంటి కోర్టు ఆదేశాలు అందలేదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రకటనలో పేర్కొన్నారు. అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

ఆర్టీసీ స్థలంలో ప్రహరీ నిర్మాణాన్ని అడ్డుకున్న కాలనీవాసులు

కోరుట్ల, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ స్థలంలో అధికారులు నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణంపై రగడ మొదలైంది. ప్రహరీ నిర్మాణంపై చట్టు పక్కల కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేయ్యడంతో నిర్మాణం వివాదాస్పదంగా మారింది. కోరుట్ల ఆర్టీసీ డిపోకు చెందిన ఎకరం ఇరవై గుంటల స్థలంలో ఇటీవల కొందరు స్థలం మాదంటూ మట్టి పోసి చదను చేసిన విషయం తెలిసిందే. స్థల ఆక్రమనకు పాల్పడిన వారిపై డిపో అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ అధికారులు ఆ స్థలంలో రాళ్లతో హద్దులను ఏర్పాటు చేసారు. ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థల పరిరక్షణ కోసం ప్రహరీ నిర్మాణం చేపట్టారు. విషయం తెలుసుకున్న చుట్ట పక్కల కాలనీ వాసులు అక్కడకు చేరుకుని పనులను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుంచి ఈ ప్రాంతం నుంచి రాకపోకలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డుకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డీఎం మనోహర్‌కు వినతిపత్రం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ చిరంజీవి అక్కడి చేరుకుని కాలనీవాసులను సముదాయించారు.



డిపో మేనేజర్‌తో మాట్లాడుతున్న కాలనీ వాసులు

రూ.7,300 పలికిన పత్తి ధర

జమ్మికుంట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తి ధర రూ.7300 పలికింది. శుక్రవారం మార్కెట్ యార్డుకు 50మంది రైతులు 464 క్వింటాళ్ల విడి పత్తి విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలం పాట ద్వారా గరిష్ఠ ధర రూ.7300, కనిష్ఠ ధర రూ.6400 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు. పత్తి కొనుగోళ్లను వ్యవసాయ మార్కెట్ ఇన్‌చార్జి రాజు దగ్గరుండి పర్యవేక్షించారు. శని, ఆదివారాలు సాధారణ సెలవుదినాలు కాగా, సోమవారం తిరిగి పత్తి క్రయవిక్రయాలు ప్రారంభం కానున్నాయి.

చిల్లర నాణేలతో నామినేషన్

ఇల్లందకుంట, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఇల్లందకుంట గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మారపెల్లి సృజన్‌బాబు వినూత్న రీతిలో శుక్రవారం నామినేషన్ వేశారు. ఇల్లందకుంటలో నామినేషన్ వేసేందుకు అభ్యర్థి సృజన్‌బాబు సాయంత్రం 4గంటలకు కేంద్రానికి చేరుకోగా రిటర్నింగ్ అధికారి 31 టోకెన్ ఇచ్చారు. ఆఖరి టోకెన్ కావడంతో అతను చిల్లర నాణెలు వెయ్యి రూపాయలు ఇచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అధికారులు అప్పటికే రాత్రి 10గంటలు కాగా, వాటిని లెక్కించేందుకు కొంత సమయం పట్టింది. ఈ విషయంపై సృజన్‌బాబును అడుగగా రూపాయి విలువ తగ్గలేదని చెప్పేందుకు ఈ నిర్ణయం తీసుకొని నామినేషన్ వేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు చెప్పారు.



చిల్లర నాణెలను లెక్కిస్తున్న ఎన్నికల సిబ్బంది

సర్పంచ్‌లో బరిలో 80 ఏళ్ల వృద్ధురాలు

● జనరల్ మహిళ రిజర్వు

● ఉప్పట్ల పోటీలో అందరూ ఎస్సీ మహిళలే

మంథని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పట్ల గ్రామ పంచాయతీ ఎన్నికలు రాజకీయంగా చర్చనీయాశంగా మారాయి. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీల కోసం అంతా యువతా ఉత్సాహం చూపుతుండగా.. వారి కంటే నేనేం తక్కువ కాదంటూ.. ఉప్పట్ల గ్రామ సర్పంచ్‌గా కాసిపేట వెంకటమ్మ అనే వృద్ధురాలు నామినేషన్ దాఖలు చేశారు. 80 ఏళ్ల వయస్సులో సైతం గ్రామ ప్రజలకు సేవ చేయటానికి ముందుకు వచ్చిన వెంకటమ్మను అందరూ అభినందిస్తున్నారు. ఉప్పట్ల గ్రామ సర్పంచ్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కాగా ప్రస్తుతం సర్పంచ్ పోటీలో ఉన్న ముగ్గురు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే ఉండటం గమన్హారం. గ్రామంలోని 8 వార్డుల్లో 4 వార్డులు జనరల్‌గా రిజర్వు కాగా, మరో నాలుగు ఎస్సీలకు రిజర్వు అయ్యాయి.

అయితే మొత్తం 8 స్థానాల్లో సైతం ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారే పోటీలో ఉండటం చర్చనీయాంశంగా మారింది.



సర్పంచ్‌గా పోటీ చేస్తున్న కాసిపేట వెంకటమ్మ

దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంత్రి పూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న మంత్రి పొన్నం, విప్ ఆది శ్రీనివాస్



స్పీడ్ బోట్‌లో స్వామి దర్శనానికి వెళ్తున్న మంత్రి, విప్

బోయినపల్లి, డిసెంబర్, 5 (ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ దత్తాత్రేయ స్వామివారిని వేడుకున్నట్లు రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బోయినపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి గుట్టపై జరుగుతున్న దత్త జయంతి ఉత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పీడ్ బోట్‌లో మంత్రి పొన్నం, విప్ ఆది గుట్టపై చేరుకున్నారు. సందర్భంగా దత్తాత్రేయ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ విప్ ఆది శ్రీనివాస్‌లకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటాలను, ప్రసాదాలను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దత్త జయంతి ఉత్సవాల సమయంలోనే కాకుండా ప్రతి రోజు దర్శనం కోసం బోట్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుల కనకయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కుస రవీందర్, మండల పార్టీ అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వేములవాడలో భక్తుల రద్దీ



భీమేశ్వరాలయంలో భక్తులు



క్యూలైన్‌లో స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

వేములవాడ టౌన్, డిసెంబరు 05(ఆంధ్రజ్యోతి): వేములవాడ భీమేశ్వరస్వామి దేవస్థానం భక్తజనసంద్రమైంది. శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 25వేలకు పైగా భక్తులు తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించారు. వేలాదిమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. వేలాదిమంది భక్తులు కోడెల మొక్కులు చెల్లించారు. ఆలయంలో స్వామివారికి భక్తులు అభిషేక పూజలు చేశారు. నిత్యఅన్నదాన సత్రం పై అంతస్థులో కల్యాణం, సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామివారికి మహాలింగార్చన, కుంకుమపూజలు, పెద్ద పల్లకి సేవలు, ఆకుల పూజలు చేసి భక్తిప్రపత్తిని చాటారు. అనంతరం భీమేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. రాజరాజేశ్వరస్వామివారిని ఎల్ఈడి స్క్రీన్‌లో దర్శించుకొని తరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈఈ రాజేష్ క్యూలైన్‌లను పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేశారు.

బద్దిపోచమ్మకు బోనాలు

భీమేశ్వరస్వామివారిని దర్శించుకున్న భక్తులు బద్దిపోచమ్మకు బోనాలు సమర్పించారు. వేలాదిమంది భక్తులతో బద్దిపోచమ్మ ఆలయం రద్దీగా మారింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

యూనివర్సిటీ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎస్సారార్ విద్యార్థులు



మోతె అనిల్



ఎడ్ల విష్ణువర్ధన్



గుగ్గిళ్ల సంతోష్

కరీంనగర్ స్పోర్ట్స్ డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత అంతర విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ పోటీలకు నగరంలోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ స్థాయి క్రాస్‌కంట్రీ, అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు మోతె అనిల్, ఎడ్ల విష్ణువర్ధన్, గుగ్గిళ్ల సంతోష్‌లు హర్యానా రాష్ట్రం రోతక్‌లో దయానంద్ యూనివర్సిటీలో ఫిబ్రవరి 21న జరిగే అఖిల భారత యూనివర్సిటీ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ఇన్‌చార్జి పీడీ డాక్టర్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ నితిన్ పాఠక్, టి రాజయ్య, డిగ్రీ కళాశాలల లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి, డాక్టర్ మీసాల మల్లారెడ్డి, పడాల తిరుపతి తదితరులు అభినందించారు.

ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభిస్తున్న ప్రిన్స్‌పాల్

రామగిరి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): మంథని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, అండ్ 17 బాలబాలికల బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ కనుంట్ల లక్ష్మన్‌లు ముఖ్యఅతిథిలుగా హాజరై పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, కొమురోజు శ్రీనివాస్, విజయ్, ఖాజాబి, నాలుగు జిల్లాలకు చెందిన అండర్ 14, 17బాలబాలికలు పాల్గొన్నారు.

యాసంగి ప్రణాళిక ఖరారు

(5వ పేజీ తరువాయి)

అందనున్నాయి. అవసరమైతే రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా ఆ నియోజకవర్గంలోని ఎస్సారెస్పీ భూము లకు సాగు నీటిని విడుదల చేయనున్నారు. చెరువులు, కుంటల్లో కూడా పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. భూగర్భ జలాలు పైపైనే ఉండడంతో వ్యవసాయ బావుల్లో నీళ్లు బాగానే ఉన్నాయి. యాసంగి సాగుకు నీళ్లకు ఢోకా లేకపోవడంతో రైతులు పూర్తి స్థాయిలో పంటలను సాగు చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో సాగయ్యే భూమిలో 80 శాతానికి పైగా వరి పంటనే రైతులు సాగు చేయనున్నారు. సన్నాలు సాగు చేసే రైతులకు ప్రతి సీజన్‌లో క్వింటాలు ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ఏడాది యాసంగిలో సాగు చేసిన సన్న రకం ధాన్యానికి ఇప్పటి వరకు బోనస్ చెల్లించ లేదు. దీంతో ఈ సీజన్‌లో బోనస్ చెల్లిస్తుందా, లేదా అనే అనుమానాలతో ఈసారి దొడ్డు రకం వరి సాగు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే పలువురు రైతులు దొడ్డు రకం వరి పంటను సాగు చేసేందుకు వరి నార్లు పోస్తున్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

సుల్తానాబాద్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): నీరుకుళ్ల రోడ్డులో గల అయ్యప్ప స్వామి ఆల య అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం అయ్యప్ప ఆలయంలో అన్నయ్య గౌడ్ పుష్పలత దంపతులు పూజ లు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నయ్యగౌడ్ మాట్లాడుతు దాతల సహకా రంతో నీరుకుళ్ల రోడ్డులో ఆలయ నిర్మాణం చేపట్టామని, భక్తులకు స్వాములకు వసతి సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తాన న్నారు. అన్నయ్య గౌడ్ దంపతులను ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, టీకే ప్రభాకర్, మాటేటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, గాదాసు రవిందర్, రామిడి రవీందర్ మహిళలు ఘనంగా సన్మానించారు. అర్చకులు సౌమిత్రి శ్రావణ్ కుమార్, హరిణి, వసుద, వల్లకొండ మహేష్, రమేష్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు జరిగేలా చర్యలు

పెద్దపల్లి, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచిం చారు. సోమవారం కలెక్టరేట్‌లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6న పీవో, ఏపీవోలకు శిక్షణ, అదే సమయంలో ఫారం 14 అందిం చిన ప్రతీ ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించి ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అలాట్ చేసిన అధికారులందరూ విధులకు హాజరయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చెక్ చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవా లన్నారు. పోలింగ్ ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్ద చేరుకునేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్‌కు చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ జాగ్రత్తగా చేయా లని తొందర పడాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలోని మొదటి విడత పోలింగ్‌లో 4 సర్పంచ్ స్థానాలు, 210 వార్డులు ఏకగ్రీవమైనాయని, 95 గ్రామ పంచాయతీలు, 670 వార్డులకు ఈనెల 11న పోలింగ్ నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన రోజే ఉపసర్పంచ్ ప్రక్రియ ముగిసే విధంగా చర్యలు తీసుకోవాలని, 50 శాతం కంటే ఎక్కువ వార్డు సభ్యులు అందుబాటులో ఉండేలా వారికి సమాచారం అందించాలన్నారు. జడ్పీ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా నామినేషన ప్రక్రియ జరగాలి

పెద్దపల్లి రూరల్, (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మండ లంలో సాగుతున్న మూడో విడత నామినేషన్‌లను సజావుగా జరిగేలా అధికారులు చూడాలని ఎన్నికల అబ్జర్వర్ సుజాత అన్నారు. శుక్రవారం పెద్దకల్వల, రాఘవపూర్, రంగాపూర్‌లోని నామినేషన్ కేంద్రాలను అబ్జర్వర్ పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అబ్జర్వర్ సుజాత మాట్లాడుతూ నామినేషన్‌లో భాగంగా అభ్యర్థుల నుండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్ ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు గీత వాణి, ఆర్వోలు పాల్గొన్నారు.


రాఘవపూర్‌లో నామినేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అబ్జర్వర్ సుజాత

ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి


మాట్లాడుతున్న డీసీపీ రాంరెడ్డి

మంథని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు జరిగే విధంగా అందరు సహకరించాలని డీసీపీ భూక్య రాంరెడ్డి కోరారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యం లో చిన్నఓదాల, గోపాల్‌పూర్, రచ్చపల్లి, గుంజపడుగు గ్రామాల్లో కీలకమైన పోలింగ్ కేంద్రాలను గురువారం డీసీపీ రాంరెడ్డి సందర్శించారు. పలు గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ పోలింగ్ సమయంలో ఎవరూ శాంతి భద్రతలకు విఘాతం కల్గించవద్దన్నారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో జరిగే పంచాయతీ ఎన్నికల సందర్భంగా అందరూ ఎంసీసీ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు. సీఐ రాజు, ఎస్‌ఐలు డేగ రమేష్, సాగర్‌లు ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, (ఆంధ్రజ్యోతి): రామగిరి మండ లం సుందిల్ల, జల్లారం గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యం లో ఎన్నికల నియమావళిపై అవ గాహన సదస్సు జరిగింది. డీసీపీ రాంరెడ్డి, ఏసీపీ రమేష్‌లు ఎన్నికల గురించి ప్రజలకు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించు కోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లోనుకావద్దని సూచించారు. పోలింగ్ బూత్‌ల వద్ద సదుపాయాలను డీసీపీ రాంరెడ్డి పరిశీలించారు. టూటౌన్ సీఐ ప్రసాదరావు, ఏఎస్సై తిరుపతిరెడ్డి, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం, (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పకుం డా పాటించాలని ఎంపీడీవో సురేష్, ఎస్‌ఐ ఎస్.రవికు మార్ సూచించారు. ఎంపిడిఓ కార్యాలయంలో పోటీ అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబం ధనలకు లోబడి అభ్యర్థులు ప్రచారానికి ఖర్చు చేయా లని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు, భయభ్రాం తులకు గురి చేస్తే చట్టపరంగా చర్యలుంటాయని హెచ్చరించారు. ప్రచారానికి కేటాయించిన సమయా ల్లోనే మాత్రమే ఓటర్ల వద్దకు వెళ్లాలని సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే 5 సంవత్సరాల పాటు పోటీకి అనర్హులుగా వేటు వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

జిల్లా కోర్టును పట్టణ పరిధిలో నిర్మించాలి

పెద్దపల్లిటౌన్, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి) పెద్దపల్లి పట్టణ పరిధిలోనే జిల్లా కోర్టు నిర్మించాలని నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్ నేతృత్వంలోని న్యాయవాదులు డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ అధ్యక్షుడు లకిడి భాస్కర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టలేదని, ఆయనను తొలగించలేదని, తాత్కాలికంగా మాత్రమే అధ్యక్షుడిపై ఏడాదికాలం పాటు సస్పెన్షన్ వేటు వేశామన్నారు. సభ్యులకు సరైన సమాచారం లేకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేయడం వల్లే మెజారిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి భాస్కర్‌పై వేటు వేసినట్లు తెలిపారు. రాఘవాపూర్ వద్ద కోర్టు నిర్మాణం చేపట్టే తీర్మానంపై బార్ అసోసియేషన్ సభ్యులెవరు సంతకాలు చేయలేదని, మొదటి నుండి ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో ఎక్కడైనా కోర్టు నిర్మాణానికి తమకు అభ్యంతరం లేదని, అలా కాదని రాఘవాపూర్‌లో కోర్టు ప్రతిపాదనలను అమలుచేస్తే ఎదురిస్తామని న్యాయవాదులు స్పష్టం చేశారు. సభ్యులు రెడ్డి శంకర్, బొంకూరి శంకర్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతిసింగ్, మామిడిపల్లి శరత్ కుమార్, లవన్ కుమార్, రెడ్డి నర్సింగ్, తాని నరేష్, ఆసరి రమేష్ యాదవ్, ఉద్దెండ నవీన్, పాతర్ల శివ, బోండ్ల గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్వరాచారి త్యాగం వృథాకాదు


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. బీసీ రిజర్వే షన్ల అమలు కోసం ప్రాణ త్యాగం చేసిన ఈశ్వరాచారికి అంబేద్కర్ చౌరస్తాలో పుట్ట మధు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నివా ళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఈశ్వరాచారి చేసిన ప్రాణ త్యాగం వృథా కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను రాజకీయ ప్రయోజ నాల కోసం వాడుకుంటుందని మండిపడ్డారు. బీసీలంతా ఏకమై రిజర్వేషన్లు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నేతలు ఏగోళపు శంకర్‌గౌడ్, తగరం శంకర్‌లాల్, పుప్పాల తిరుపతి, కుమార్, యాకూబ్, సత్తయ్య, రాజబాబు, మల్లయ్యలు పాల్గొన్నారు.

పెరిక సంఘం కార్యవర్గం


సన్మానిస్తున్న పెరిక సంఘం నాయకులు

కళ్యాణ్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): రామగుం డం కార్పొరేషన్ పెరిక సంఘం అధ్యక్షుడిగా పోతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శి మార్త రాజేశంను శుక్రవా రం పురగిరి క్షత్రియ పెరిక సంఘం సమావేశంలో ఎన్ను కున్నారు. ఉపాధ్యక్షులుగా రఘురాం, చంద్రశేఖర్, కోశాధి కారిగా కందుల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శు లుగా కనకరాజు, కొమురయ్యలను ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్‌లో పెరిక సామాజికవర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. పెరిక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, బండి చంద్రమౌళి, చొక్కయ్య, అచ్చె వేణు, కోట రాజు, తిరుపతి, దుండె మల్లేష్, చంద్రమౌళి, పెట్టెం రాములు, సత్యనారా యణ, తిరుపతి, ఈశ్వరయ్య, వికాస్, నరేందర్ పాల్గొన్నారు.

పోలీసుల విస్తృత తనిఖీలు


వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

కోల్‌సిటీ, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): బాబ్రీ మసీ దు ధ్వంసం డిసెంబర్ 6 సందర్భంగా ముందస్తుగా గోదావరిఖని పోలీసులు శుక్రవారం సాయంత్రం ఆకస్మిక వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎలాంటి సంఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనా రెడ్డి, రవీందర్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. గాంధీ చౌక్, రమేష్‌నగర్, తిలక్‌నగర్, ఫైవింక్లయిన్, అడ్డగుంటపల్లి, మార్కండేయకాలనీ, బస్టాండ్ ప్రాం తాల్లో ఎస్‌ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది వాహనాల తనిఖీ చేశారు. ప్రధాన జంక్షన్లు, కాలనీలు, ప్రార్థన మందిరాల వద్ద నిఘా కొనసాగుతుందని వారు తెలిపారు. ఎస్‌ఐలు రమేష్, భూమేష్, అనూష, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తారం, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు పోతారం వద్ద వాహనాలను పరిశీలించారు. ఎస్‌ఐ ఎస్.రవికుమార్ మాట్లాడుతూ అక్రమ మద్యం, డబ్బు రవాణాపై తనిఖీలు చేపడుతున్నట్లు, తనిఖీల్లో పట్టు బడితే చట్టపరంగా చర్యలుంటాయని, రూ.50 వేలకు మించి ఎవరూ నగదు తీసుకెళ్లవద్దని, తీసుకెళ్తే రశీదు తీసుకెళ్లాలని సూచించారు.

పాలకుర్తి,అంతర్గాం, (ఆంధ్రజ్యోతి): అంతర్గాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముద్దిర్యాల అడ్డరోడ్డు వద్ద ఎస్‌ఐ వెంకటేష్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ..ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున మద్యం, నగదు సరఫరా జరగకుండా తనిఖీలు జరుపుతామన్నారు. ప్రతి వాహనదారుడు వాహనపత్రాలను ఉంచుకోవాలని, మద్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు.ప్రతి వాహనదారుడు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు.

ఎన్టీపీసీలో మాక్ డ్రిల్


మాక్ డ్రిల్‌లో క్లోరిన్ లీకేజీని నివారిస్తున్న జవానులు

జ్యోతినగర్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టులో శుక్రవారం సీఐఎస్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీపీసీ ప్రాజెక్టుతోపాటు పలు పరిశ్రమల్లో క్లోరిన్ గ్యాస్ లీక్ అయి నప్పుడు, వివిధ రకాల ప్రమాదాలు జరిగి నప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ప్రదర్శన నిర్వహించారు. సీఐఎస్ఎఫ్ రామగుండం యూనిట్ కమాండెంట్ అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కమాండెంట్లు ఆంజనేయరాజు, ఓవికేశాస్త్రి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఏఆర్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఫైర్ విభాగం అధికారి లక్ష్మినారాయణ, జవానులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

మంథని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ ఆరీఫోద్దీన్‌ను గురువారం బీసీ సంక్షేమ సం ఘం నేతలు కలిశారు. గుంటిపల్లి సమ్మయ్య, గొల్లపల్లి రాయమల్లు, కొమ్ము సమ్మయ్య, అరె ఆనంద్‌లు తహసీల్దార్‌ను సన్మానించారు.

జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ


ఎంపికైన విద్యార్థిని సన్మానిస్తున్న ఇస్మాయిల్, బహుమతి అందుకుంటున్న విద్యార్థి

పాలకుర్తి, డిసెంబరు 5 (ఆంధ్ర జ్యోతి): మండలం పరిధిలోని యూని వర్సల్ పాఠశాల(8 వ తరగతి) విద్యార్థిని శ్రీనిత్య రాష్ట్ర స్థాయి ఇన్ స్పైర్ మనాక్ అవా ర్డుకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఇస్మా యిల్ శుక్రవారం తెలిపారు. ఎన్టీపీసీ జిల్లాపరిషత్ పాఠశాలలో జరిగిన మూడు రోజుల బాల వైజ్ఞానిక ప్రద ర్శన, ఇన్‌స్పైర్ మనాక్ అవార్డులలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందన్నారు. డీఈవో శారద, డిఎస్‌వో వి హన్మంతు జ్ఞాపిక,సర్టిఫికెట్ అందజేశారు.

ముత్తారం, (ఆంధ్రజ్యోతి): దర్యాపూర్ మోడల్ స్కూ ల్ విద్యార్థులు జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనాక్ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఎన్టీపీసీ జడ్పీహెచ్ఎస్‌లో జరిగిన పోటీల్లో మోడల్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి పి.సాయివర్షిత్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 8వ తరగతి విద్యార్థి సిహెచ్.విష్ణుసాయి బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో భాగంగా బయో పెస్టిసైడ్ (జీవ పురుగు మందులు) అనే ప్రాజెక్ట్ ప్రగతి నివేదికను ప్రదర్శించి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతిని సాధించాడు. ఎంఈఓ హరిప్రసాద్, ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ కార్యవర్గం

జ్యోతినగర్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ ప్రాతి నిధ్య కార్మిక సంఘం ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) కార్యవర్గాన్ని శుక్రవారం యూనియన్ సెక్రటరీ జనరల్ బాబర్ సలీంపాషా ఆధ్వర్యంలో ఎన్ను కున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సువార్తన్ రావు, ప్రధా న కార్యదర్శి వేముల కృష్ణయ్య, కోశాధికారి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోపాల్‌రావు, రాములు, వెంకట రమణ, కంది రాజేశం, విజేందర్ రెడ్డి, హరిబాబు, అసి స్టెంట్ జనరల్ సెక్రటరీలు, అడిషనల్ జనరల్ సెక్రట రీలు, వైస్ ప్రెసిడెంట్లు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు, కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈడీ చందన్ కుమార్ సామంతను కలిసి కమిటీ జాబితాను అందించారు.

స్థలాన్ని కాపాడండి

కళ్యాణ్‌నగర్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఎఫ్‌సీఐ ఎక్స్‌సర్వీస్‌మెన్ కాలనీలో పాఠశాల కు కేటాయించిన స్థలాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చదును చేస్తున్నారని, అధికారులు కాపాడాలని కాలనీ ప్రతినిధి మల్లేషం కోరారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్స్‌సర్వీస్‌మెన్‌ల నివాసాలకై ప్రభుత్వం వద్ద నుంచి 20ఎకరాల స్థలాన్ని 280మందికి ప్లాట్లు కేటాయించారన్నారు. ఇదే సమయంలో హెల్త్ కేర్ సెంటర్, స్కూల్‌కు స్థలాన్ని కేటాయించారన్నారు. స్కూల్ స్థలాన్ని కొందరు గతంలో కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తే తాము అడ్డుకున్నామన్నారు. గురువారం కొందరు వ్యక్తులు చదును చేశారన్నారు.

రేపు జిల్లాస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలు

పెద్దపల్లి కల్చరల్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల మైదానంలో ఈ నెల 7 నుంచి జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాల, బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలు జరుగుతాయని సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట ఉమాపతి, కార్యనిర్వహణ కార్య దర్శి వాసు, కోచ్ అనూష తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు మైదానంలో ఉండాలని, జనవరి 2011 నుండి 2013 డిసెం బర్ మధ్యలో జన్మించిన వారు అర్హులని తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో అవార్డులు



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ శ్రీనివాస్

పెద్దపల్లి కల్చరల్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ జ్యోతినగర్‌లో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన, ఇన్‌స్పైర్ అవార్డుల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు పలు అవార్డులు సొంతం చేసుకున్నారు. వాటర్ కన్సర్వేషన్, మేనేజ్‌మెంట్ విభాగంలో జూనియర్ స్థాయిలో సాధ్వి జెసి ప్రథమ, సీనియర్ స్థాయిలో శృతి ప్రియ ద్వితీయ స్థానం సాధించి కామారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శుక్రవారం గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడు తూ విద్యార్థులకు చదువుతోపాటు వైజ్ఞానిక ప్రదర్శనలు, టూర్‌లు, సాం స్కృతిక, క్రీడల్లో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విద్యార్థుల ను అభినందించి ప్రశంసాపత్రాలు, అవార్డులు అందించారు. కరస్పాం డెంట్ అల్లెంకి రజనీదేవి, ప్రిన్సిపాల్ విజయ్, గైడ్ టీచర్ సదానందం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొని అభినందించారు.

ముగిసిన హార్ట్‌ఫుల్‌నెస్ హెల్ప్ ప్రోగ్రాం

ముత్తారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ముత్తారం జూనియర్ కళాశాలలో గతనెల 21న ప్రారంభమైన హార్ట్ ఫుల్‌నెస్ హెల్ప్‌ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. విద్యార్థులకు మెడిటేషన్, ఇన్‌స్పెషన్, మోటివే షన్ క్లాసులు ఇచ్చారు. సిహెచ్.సరోజ, యు.నాగకుమారిలు విద్యార్థులు ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలి, ఎలా చదవాలి, సమయాన్ని ఎలా విని యోగించుకుంటూ పరీక్షలకు సిద్ధం కావాలనే విషయాలపై అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జీఎల్ఎన్ రావు, స్టూడెంట్ కౌన్సెలర్ జె.రాజేశం, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

ముత్తారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఓడేడు గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు దాసరి సృజన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు ఆయనకు పార్టీ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోటగిరి శ్రీనివాస్, దాసరి చంద్రమౌళి పలువురు నాయకులున్నారు.

నేల ఆరోగ్యం పంటకు శ్రీరామరక్ష

కాల్వశ్రీరాంపూర్, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): నేల ఆరోగ్యంగా ఉంటేనే పంటలు అధికంగా పండి, దిగుబడి వస్తాయని కూనారం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త సతీష్ చంద్ర అన్నారు. శుక్రవారం వ్యవ సాయ పరిశోధన స్థానంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నేల సారవంతంగా ఉండేందుకు పంట మార్పిడి చేయా లన్నారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరిగి, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. వరి కొయ్యలు కాల్చవద్దని, దీని వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు. ఏఓ నాగార్జున, రైతులు వెంకట్ రెడ్డి, రవీందర్, గిరిధర్, అశోక్ పాల్గొన్నారు.

జాతీయ జంబోరీలో జిల్లా స్కౌట్స్, గైడ్స్ ప్రతిభ


సర్టిఫికెట్‌లతో స్కౌట్స్ అండ్ గైడ్స్

కోల్‌సిటీటౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఇటీవల జరిగిన భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ జంబోరిలో జిల్లాకు చెందిన స్కౌట్స్, గైడ్స్ ప్రతిభ కనపర్చారు. జిల్లా నుంచి గోదావరిఖని శ్రీరామ విద్యానికేతన్‌కు చెందిన నలుగురు స్కౌట్స్, 6గురు గైడ్స్, జెడ్‌పీహెచ్ఎస్ బాలికల పాఠశాల నుంచి నలుగురు స్కౌట్స్, సుల్తానాబాద్ కేజీబీవీ నుంచి ఇద్దరు గైడ్స్ పాల్గొని దేశభక్తిని పెంపొందించే కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పాయనీరింగ్, అడ్వేంచర్స్ ఇతర కార్యక్రమాల్లో ఉత్తీర్ణత సాధించారు. వీరికి స్కౌట్స్ మాస్టర్‌గా జొన్నల రవీందర్, గైడ్ కెప్టెన్‌గా విజయ పాల్గొన్నారు. ప్రతిభ కనపర్చిన స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు జిల్లా విద్యాశాఖ అధికారి శారద సర్టిఫికెట్‌లు అందజేయగా, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి జ్యోతి, మండల విద్యాధికారి జింక మల్లేశం అభినందించారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కోల్‌సిటీటౌన్, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సైబర్‌నేరాల నియంత్రణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సైబర్ క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్ర వారం సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్‌ఐ మారుతి మాట్లాడుతూ అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, తెలిసి తెలియని లింక్‌ను ఓపెన్ చేయకూడదన్నారు. అనంతరం సైబ ర్‌నేరాలపై జాగ్రత్తగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సైబర్‌క్రైమ్ కానిస్టేబుల్ మౌనిక, సంతోష్, కీర్తి వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపల్ ఆరోగ్య మేరి, ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్న, నీతూఉషా, రేణుక, ఎన్‌సీసీ కెడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

మంథని, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందని డీసీసీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కిషన్‌జీ అన్నారు. గురువారం విలేక రులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో సంపూర్ణ అభివృద్ధి, మౌలిక సదుపా యాల కల్పనకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్య దర్శిలు బలపర్చిన కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో పార్టీ మద్దతుదారుల విజయం కోసం కాంగ్రెస్ పార్టీ క్యాడర్, బీసీ సెల్ నాయకులు కృషి చేయాలని కోరారు.

రామాలయం నిర్మాణానికి భూమి పూజ

ముత్తారం, డిసెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కాసర్లగడ్డ వద్ద రామాలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన మారం నారాయణ రెడ్డి, పెయ్యల కుమార్, రాజయ్య ఆలయ నిర్మాణానికి భూమి దానం చేయగా, ఆలయ నిర్మా ణానికి శ్రీకారం చుట్టారు. మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుచ్చంరావు, ఓదెలు పాల్గొన్నారు.

దివ్యాంగులను ప్రోత్సహించడం ప్రతీ ఒక్కరి బాధ్యత

పాలకుర్తి, డిసెంబరు5(ఆంధ్రజ్యోతి): భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జీహెచ్ఎమ్ కె సురేంద్రప్రసాద్ అధ్యక్షతన దివ్యాంగుల ఉపాధ్యాయురాలు రాధ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. దివ్యాంగుల సామర్థ్యాలు, ప్రతిభను గుర్తించి ప్రోత్సహిండం ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. దివ్యాంగులైన పిల్లలకు పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. విద్యా ర్థులకు ప్రేరణాత్మకమైన సందేశానిచ్చే జీవిత చరిత్రలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఎంపీడీవో పొల్సాని శశికళ, ఎంఈవో తానం విమల,ఫిజియోథెరపిస్ట్ సాయి ప్రియ, ఉపాధ్యాయులు వి సత్యనారా యణరెడ్డి, రాజేశం, చాంద్‌పాషా,ఎమ్ సుజాత పాల్గొన్నారు.



శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

గోదావరిఖని, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సింగరేణి వ్యాప్తంగా ఉన్న 54 మంది రామగుండం ఏరియా-1 టీటీసీలో 12రోజులు పాటు వాల్వో డంప్ ట్రక్ డ్రైవింగ్ శిక్షణ పొందిన అభ్యర్థులకు శుక్రవారం ఆర్‌జీ-1 జీఎం లలిత్ కుమార్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోషం, సీఎంఓఏఐ ఉపాధ్యక్షులు పెరుమాండ్ల శ్రీనివాస్, ఎస్ఓటూ జీఎం చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఎస్ఆర్ ఏ హనుమంత్ రావు, వొల్వో మేనేజర్ హరిబాబు, టీటీసీ మేనేజర్ అశోక్‌రావు పాల్గొన్నారు.

ఏఐటీయుసీ ఆధ్వర్యంలో ధర్నా

రామగిరి, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): ఎన్‌హెచ్‌రోడ్ కోసం తరలిస్తున్న మట్టి లారీలను విధుల సమయంలో నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సింగరేణి సంస్థ ఆర్జీ-3 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయుసీ ధర్నా చేపట్టారు. డ్యూటీ షిఫ్ట్ చేంజ్ టైమింగ్‌లో గంట పాటు లారీలను నిలుపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చాలని, దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే చేయించాలని పేర్కొన్నారు. నాయకులు జూపాక రాంచందర్, బండారి క్రాంతి, ఎంఆర్‌సీ రెడ్డి, రంజిత్, గంగాధర్, కేత శ్రీనివాస్, రమేశ్, మహేష్, అనిల్, చంద్రశేఖర్, అక్షయ్‌లు పాల్గొన్నారు.

ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా ఆపరేటర్లకు అవకాశం


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న అధికారులు

గోదావరిఖని, డిసెం బరు 5(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళా కార్మికు లకు అవకాశం కల్పించా లన్న సీఎండీ ఎన్ బల రామ్ ఆలోచన మేరకు సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్‌గా, బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి అవకాశం కల్పిస్తోంది. ఇటీవలనే దరఖాస్తులకు ప్రకటన చేయగా 43మంది దరఖాస్తు చేశారు. వీరిలో ఇంటర్వ్యూలకు 35మంది హాజరయ్యారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎంపిక కమిటీ సభ్యులు జీఎం (సీపీపీ) ఏ మనోహర్, జీఎం (పర్సనల్) ఐఆర్ పీఎం కవితా నాయుడు, జీఎం (ఓసీపీ) పీ ఎలిషా, సీఎంఓ ఆర్ కిరణ్ రాజ్ కుమార్, జీఎం (హెచ్‌ఆర్‌డీ) ఆర్ విజయ ప్రసాద్, జీఎం (ఎంఎస్) బొజ్జా రవి మహిళా అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన మహిళా అభ్యర్థులకు మెడికల్ టెస్టుల అనంతరం సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్/ హెవీ మోటార్ వెహికల్ విభాగంలో 30రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్‌తో పోస్టింగ్ ఇస్తారని తెలిపారు.

రిటైర్డ్ కార్మికులకు రూ.15వేల పెన్షన్ ఇవ్వాలి

గోదావరిఖని, డిసెంబరు 5(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పని చేసిన రిటైర్డ్ కార్మికులకు రూ.15వేల కనీస పెన్షన్ ఇవ్వాలని సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌతం శంకర య్య డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 35ఏళ్ల క్రితం రిటైర్డ్ కార్మికుల ఇబ్బం దులను పరిగణలోకి తీసుకుని కోల్‌మైన్స్ పెన్షన్ స్కీమ్‌ను రూపొం దించారని, బేసిక్‌లో 25శాతం పెన్షన్ ఇస్తామని చెప్పారన్నారు. ఇప్పటికీ పెన్షన్ పెంచడం లేదని, కొందరికి నెలకు రూ.1000 నుంచి రూ.1200 పెన్షన్ వచ్చిన పరిస్థితి ఉందన్నారు. కనీస పెన్షన్ రూ.15 వేలు చెల్లించాలని, యేటా పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే రిటైర్డ్ కార్మికులకు అధికారుల మాదిరిగా అపరిమితంగా మెడికల్ సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్డ్ కార్మికులకు తెల్లరేషన్ కార్డు, ఇతర సౌకర్యాలు వర్తింప చేయాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, నాయకులు వేగోళపు మల్లయ్య, జవహర్, రఫిక్, గుర్రాల శంకర్, సిద్ధి రాయమల్లు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గౌతం శంకరయ్య